నిర్ణయాత్మక శక్తి బీసీలదే..

కాసాని గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

కాంగ్రెస్‌కు బీసీలు బుద్ధి చెప్పాలి

చేవెళ్లలో బీసీలదే నిర్ణయాత్మక శక్తి అని బీసీ సంఘాలు పేర్కొంటున్నాయి. బీసీలోని కుల సమూహాలన్నీ ఏకతాటిపైకి వచ్చి తమ సత్తా చాటాలని బీసీ నేతలు పేర్కొంటున్నారు. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుని బీసీ కులాల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ బీసీలపై వివక్ష చూపుతూ వస్తున్నదని, అగ్ర వర్ణాలు బీసీలను రాజకీయంగానూ అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నదని బీసీ నేతలు మండిపడుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతామని పేర్కొన్నారు. కాసానికి టికెట్ ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీ వర్గాలకు ప్రాధాన్యం కల్పించారని నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని నేతలు స్పష్టం చేశారు.

- రంగారెడ్డి, మే 5 (నమస్తే తెలంగాణ)

కాసానితోనే సమస్యలు పరిష్కారం

పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా చాటుతాం. గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎంపీలుగా గెలుపొందిన ఇద్దరు నాయకులు సొంత ప్రయోజనాల కోసం ఇతర పార్టీల్లోకి వెళ్లి ఎన్నికల బరిలో నిలిచారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశం కల్పించడం గొప్ప పరిణామం. బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. కాసానితోనే బీసీల సమస్యలు పరిష్కారం.

– కావలి గోపాల్ ముదిరాజ్, సోలీపేట్(షాబాద్)

బీసీ నాయకుడికే ఓటు వేయాలి

బీఆర్ఎస్ పార్టీలో 50శాతం సీట్లు బీసీలకు కేటాయించడం సంతోషకరం. కాసాని జ్ఞానేశ్వర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా పదవులు చేపట్టి అనేక అభివృద్ధి పనులు చేశారు. బీసీలంతా ఆలోచించి బీసీ నాయకుడికే ఓటు వేయాలి. పార్లమెంట్‌లో తెలంగాణ గొంతు వినిపించాలంటే కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలి.

– ఈదుల కృష్ణగౌడ్, బీసీనేత, నాగరగూడ(షాబాద్)

కాసానితోనే బీసీల అభ్యున్నతి..

కాసాని జ్ఞానేశ్వర్‌తోనే బీసీల అభ్యున్నతి సాధ్యం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుండడం ఇందుకు నిదర్శనం. బీసీలను అణచివేయాలని కుట్రలు పన్నుతున్న కాంగ్రెస్, బీజేపీలను ఈ ఎన్నికల్లో ఓడించాలి. చేవెళ్ల గడ్డపై బీసీల ఐక్యత చాటుతాం.

– అనంతయ్య ముదిరాజ్,
తాండూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, గ్రామం సంగెం కుర్దు

బీసీల బలోపేతానికి కాసాని కృషి ..

బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. అగ్ర వర్ణాల రాజకీయ నాయకులకు ఓటుతోనే బుద్ధి చెప్పాలి. కాసాని జ్ఞానేశ్వర్ బీసీ కులాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తాడు. బీసీలను అవమాన పర్చేలా మాట్లాడుతున్న ఇతర రాజకీయ పార్టీల నేతలకు ఓటుతో సమాధానం చెబుతాం. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి పార్లమెంటుకు పంపుతాం. బీసీల గొంతుకను లోక్‌సభలో వినిపిస్తాం.

– మంత్రి వెంకటయ్య, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, దేవనూర్, యాలాల

కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి

చేవెళ్ల పార్లమెంటు స్థానం నుంచి బీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి బీఆర్ఎస్ పార్టీ అవకాశం కల్పించింది. బీసీలు, ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు, బడుగు బలహీన వర్గాల నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించి బీసీల సత్తాను చాటుదాం.

– పి.అనంతయ్య, మత్స్య సహకార సంఘం నాయకుడు,
ముజాహిద్‌పూర్, కులకచర్ల మండలం

పార్లమెంట్‌లో బీసీల గొంతు వినిపించాలి

బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధిచేకూరింది. రాష్ట్రంలోని బీసీ కులాలు అభివృద్ధి చెందాలంటే కాసాని జ్ఞానేశ్వర్‌తోనే సాధ్యం. బీసీలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాసానికి ఓటు వేసి పార్లమెంటుకు పంపించాలి. లోక్‌సభలో బీసీల గొంతు వినిపించేందుకు ప్రజలు ఆలోచించి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలి.

– మఠం రాజశేఖర్, మందిపల్, కులకచర్ల

బీసీలు ఏకం కావాలి..

బీసీలం ఏకం కావాలి. ఐక్యతతోనే రాజ్యాధికారం సాధిస్తాం. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. బీసీలపై గౌరవం ఉంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాసానికి ఎంపీ టికెట్ ఇచ్చారు. ఆ గౌరవాన్ని కాపాడుకుందాం. బీసీలందరినీ కలిసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తాం. కుల సంఘాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను కలుపుకొని కాసానిని గెలిపిస్తాం.

– శశికుమార్, ఆరె కటిక సంఘం ఉపాధ్యక్షుడు

కాసాని గెలుపు కోసం కృషి చేద్దాం..

కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీల్లో ఉన్న కులాలను ఏకం చేస్తాం. చేవెళ్ల గడ్డపై గులాబీ జెండాను ఎగురవేస్తాం. 93 కులాలను ఏకం చేసి బీసీల ఐక్యత కోసం, బీసీలు రాజ్యాధికారం వైపు నడువాలి. బీసీలను అణచివేసేలా మాట్లాడే వారికి తగిన బుద్ధి చెబుతాం. బీసీల ఆత్మగౌరవాన్ని అహంకార పరులకు తాకట్టు పెట్టొద్దు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు ఖాయం.

– నాగేశ్, యాదవ సంఘం నాయకుడు

బీసీల ఐక్యతతోనే హక్కులు సాధిస్తాం..

బీసీలంతా ఐక్యతతోనే మన హక్కులను సాధించుకోగలం. చేవెళ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని సత్తాచాటుదాం. కాంగ్రెస్ నాయకులు బీసీలకు దమ్ము, ధైర్యం ఉంటే చేవెళ్ల లోక్‌సభ స్థానాన్ని గెలిచి చూపించాలని సవాల్ విసరడం హేయమైన చర్య. దీన్ని తిప్పికొట్టేందుకు బీసీలంతా కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని తగిన గుణపాఠం చెప్పాలి.

– సుమన్‌గౌడ్, బండ్లగూడ

ఐక్యతతో ఓటు వేయాలి

బీసీల ముద్దుబిడ్డగా, ఉద్యమ నాయకుడిగా కాసాని జ్ఞానేశ్వర్ ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నాడు. అలాంటి నేతకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల లోక్‌సభ టికెట్ కేటాయించడం ఆనందంగా ఉంది. ఐక్యతతో బీసీలమంతా కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది. కాసాని జ్ఞానేశ్వర్‌తోనే అభివృద్ధి.

–వెంకటేశ్, బండ్లగూడ

బీసీ నాయకుడినే గెలిపిస్తాం

బీసీలు రాజకీయాలకతీతంగా బీసీ అభ్యర్థి కాసానికి ఓటు వేసి గెలిపించాలి. బీసీలు అందరూ ఐక్యతతో రాజకీయ కుట్రలను తిప్పికొట్టాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే బీసీలంటే చిన్న చూపు చూసున్నది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఓటు వేసి కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెబుతాం.

– వెంకట్, మాదాపూర్

బీసీలను చిన్న చూపు చూస్తే ఊరుకోం..

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి ఓటు వేసి గెలిపించుకుంటాం. బీసీల అందరం ఐక్యతతో ముందుకు సాగి కాంగ్రెస్ పార్టీకి బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. బీసీలను చిన్న చూపు చూస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ పార్టీ నేతలు బీసీలపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదు. బీసీ నాయకుడు కాసానికి పూర్తి మద్దతు తెలిపి గెలిపించుకుంటాం.

– జీవన్, హఫీజ్‌పేట్

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి

- కేటీఆర్ రోడ్‌షో సక్సెస్
- భారీగా తరలివచ్చిన ప్రజలు

ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యేలు కేటీఆర్,దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, తదితరులు

చంపాపేట, మే5: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం కర్మన్‌ఘాట్ ఇంద్ర, నాగేంద్ర థియేటర్ల ముందు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలోని 11 డివిజన్ల నుంచి ఆయా డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షుల సమక్షంలో రోడ్ షోకు వేలాదిగా ప్రజలు తరలి వచ్చారు. ఎటు చూసినా గులాబీ జెండాలతో ప్రజలు కేటీఆర్‌కు మద్దతు పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 10 నుంచి 12 ఎంపీ సీట్లు బీఆర్ఎస్ పార్టీకి కట్టబెడితే కేంద్రంలో ప్రతిపక్ష పాత్ర పోషించి కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వాటా తీసుకొచ్చేందుకు పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీలు గళం వినిపిస్తారని తెలిపారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రేవంత్‌రెడ్డి చెప్పిన అబద్ధపు వాగ్దానాలను నమ్మి మోసపోయినట్లు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గావరపడి మోసపోవద్దని తెలిపారు. ఏది ఏమైనా మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. బీఆర్ఎస్ సీనియర్ నేతలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్ ఇంద్ర, నాగేంద్ర థియేటర్ల వద్ద నిర్వహించిన కేటీఆర్ రోడ్ షోకు భారీగా తరలివచ్చిన జనం

లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారం

వాకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట, మే5: పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా చంపాపేట డివిజన్ పరిధిలోని సాయిరాంనగర్ కాలనీ పార్కు, డిఫెన్స్ కాలనీ పార్కుల్లోని వాకర్స్‌తో కలిసి ఆదివారం ఉదయం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి వాకింగ్, యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్‌తో మాట్లాడుతూ స్థానికేతరులను గెలిపిస్తే ఢిల్లీ నేతల ఆదేశాల మేరకు మాత్రమే పనిచేస్తారని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండే పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని 11 డివిజన్ల అభివృద్ధితో పాటు నియోజకవర్గంలో విస్తారంగా పార్కులు ఏర్పాటు చేసి ఆహ్లాదకరంగా సుందర వనాలుగా తీర్చిదిద్ది ఆయా కాలనీల ప్రజలకు అనుసంధానం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నేత గజ్జల మధుసూదన్‌రెడ్డి, నాయకులు గోగిరెడ్డి అంజిరెడ్డి, కొత్తపేట ప్రభాకర్, ఆనగొంది జంగయ్య, కొండ యాదగిరి, బొంబాయి తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ రంగంలో పనిచేసే ప్రతి ఒక్కరూ కార్మికులే..

నిర్మాణ రంగంలో పనిచేసే ప్రతి ఒక్కరూ కార్మికులేనని, కార్మికులుగా ప్రభుత్వ విభాగం కార్మిక శాఖ నుంచి గుర్తింపు పొందాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌లో కార్మిక సంక్షేమ సంఘం అసంఘటిత రంగం, తెలంగాణ భవన నిర్మాణ, ఇతర కార్మిక సంక్షేమ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో సెంట్రింగ్ తాపీ మేస్త్రీలు, నిర్మాణ రంగ కూలీలుగా పని చేసే వారందరూ కార్మికులే అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సత్యం చారి, నాయకులు వింజమూరి రాఘవాచారి, ఆందోజు శ్రీనివాసచారి, శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వెంటే ప్రజలు..

మన్సూరాబాద్: కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఆదివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి వీరన్నగుట్టకాలనీలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కొసనం వెంకట్‌రెడ్డి, అత్తాపురం రాంచంద్రారెడ్డి, నర్సింహారెడ్డి, చంద్రారెడ్డి, నర్సింహాయాదవ్, అనిల్, జగదీశ్‌గౌడ్ పాల్గొన్నారు.



వీరన్నగుట్టకాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి

కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దు

కాసానిని గెలిపించాలని కోరుతున్న కార్పొరేటర్ యాతం పవన్ కుమార్

లేమూరులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బడంగ్‌పేట, మే5: మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ ద్వారానే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అల్మాస్‌గూడ 4వ డివిజన్ లో కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో కాసాని గెలుపు కోసం కాలనీలలో విస్తృత ప్రచారం చేశారు. కాంగ్రెస్, బీజేపీపై ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని సంరెడ్డి అన్నారు. కార్యక్రమంలో సంరెడ్డి సంజీవ రెడ్డి, మహేందర్ రావు, రాజు, రాజేశ్, శ్రీనివాస్ రెడ్డి, అంజన్ రావు, సందీప్, శేఖర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

కాసానికి మద్దతుగా ప్రచారం..

కందుకూరు: కాంగ్రెస్ పార్టీ మాటలను నమ్మి ఆగం కావద్దని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఎంపీ ఎన్నికల్లో కూడ మాయ మాటలను చెప్పి ప్రజలను మోసం చేయాలని చూస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపీరెడ్డి విజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పరంజ్యోతి, గణేశ్, కొండల్‌రెడ్డి. గుయ్యని సామయ్య,డైరెక్టర్లు ఆనంద్, సామ ప్రకాశ్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి పాల్గొన్నారు.

కాసాని జానేశ్వర్‌కు బీసీలు మద్దతును ప్రకటించారు. గ్రామ గ్రామాన పార్టీల కతీతంగా బీసీలు సంఘటితమై కాసాని జ్ఞనేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించుకోవాలని తీర్మాణాలు చేస్తున్నారు. ఇరు పార్టీల అభ్యర్థులు ఓసీలు కావడంతో జ్ఞనేశ్వర్‌కు కలిసి వస్తుంది

హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ ప్రారంభం

ఆర్కేపురం, మే 5 : సరూర్‌నగర్ డివిజన్‌లోని జైస్వాల్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ భవనం ప్రారంభమైంది. ఈ భవనాన్ని ఆ సంస్థ గౌరవ అధ్యక్షుడు అహ్మద్ అలీ ఫరిస్తా, ప్రధాన కార్యదర్శి జాడి మధవరావు ట్రస్టు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అనాథలు, పేదల విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఈ ట్రస్టును ఏర్పాటు చేశామన్నారు. రానున్న రోజుల్లో పేద విద్యార్థుల ఉన్నత చదువులకు సహకరిస్తామని తెలిపారు. సమాజ సేవ చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రఘురామన్ జేఎస్ పాల్, జగదీశ్, కిరణ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి

కందుకూరు, మే 5 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు నియోజకవర్గం బీజేపీ కన్వీనరు ఎల్మటి దేవేందర్‌రెడ్డి తెలిపారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నాయకులు రాజేందర్‌రెడ్డి, జంగారెడ్డి, కల్లెం సుధాకర్ రెడ్డి,అశోక్‌రెడ్డి,దేవేందర్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు

కందుకూరు, మే 5 : దేశంలో బీజేపీ ప్రభుత్వం మళ్లీ వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. పీఎం మోదీ విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తెచ్చి పేదల ఖాతాల్లో రూ.15 లక్షల చొప్పున వేస్తామని మోసం చేశారని ఆరోపించారు. మండల పరిధిలోని బాచుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆరోగ్యరెడ్డితో పాటు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

మహిళలకు అండగా బీజేపీ

మలక్‌పేట, మే 5: ప్రధానమంత్రి నరేంద్రమోదీ మహిళల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి పాటుపడుతున్నారని బీజేపీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి మాధవీలత అన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని మలక్‌పేట నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చట్టసభల్లో మహిళలకు పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో భాగ్యనగర జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి, అరుణ రవీందర్ రెడ్డి,మహిళా మోర్చా నేతలు పాల్గొన్నారు.

సునీతారెడ్డిని గెలిపించాలి

ఎల్బీనగర్: ఎల్బీనగర్ అసెంబ్లీ పరిధిలోని చైతన్యపురి డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, చైతన్యపురి ఇన్‌చార్జి ఎస్వీ కృష్ణ ప్రసాద్, శశిధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు ఇంటింటి ప్రచారం చేశారు.

ఘనంగా ఎమ్మెల్యే సబితారెడ్డి జన్మదిన వేడుకలు

వేంకటేశ్వర స్వామి ఆలయంలో కొబ్బరి కాయలు కొడుతున్న డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి

బడంగ్‌పేట, మే5: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ శ్రీ వేంకటేశ్వర స్వామిదేవాలయంలో మహేశ్వరం నియోజక వర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా మీర్‌పేట బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి ఆధ్వర్యంలో వెయ్యొక్కటి కొబ్బరి కాయలు కొట్టి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు బీఆర్ఎస్ నాయకులతో కలిసి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మీర్‌పేట మహిళా విభాగం అధ్యక్షురాలు సునీత బాల్ రాజ్, విజయ లక్ష్మి, సిద్ధాల బీరప్ప, అంజయ్య, పల్లె జంగయ్య తదితరులు ఉన్నారు.

కర్మన్‌ఘాట్ అంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా కార్పొరేటర్ ఏనుగల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్ సిద్ధాల బీరప్ప ఉన్నారు.

ఎమ్మెల్యే సబితారెడ్డికి మెమొంటోను అందజేస్తున్న యూత్ నాయకులు

శుభాకాంక్షలు తెలిపిన నాయకులు..

కందుకూర్: మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు కందుకూరులో ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి స్వీట్లను పంచుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు సామ మహేందర్‌రెడ్డి, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్ బొక్క దీక్షిత్‌రెడ్డిలతో పాటు పలువురు ఆమె ఇంటికి వెళ్లి మెమొంటోను అందజేశారు.

మజ్లిస్‌తోనే పాతనగరం అభివృద్ధి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్దుల్లా బలాల

మలక్‌పేట, మే 5: ఎంఐఎం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుందని, అభివృద్ధిచేసే పార్టీకి ఓటేసి గెలిపించాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల ఓటర్లను అభ్యర్థించారు. ఎంఐఎం పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీకి మద్దతుగా ఆదివారం ఆయన మూసారాంబాగ్ శ్రీపురం కాలనీలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ మలక్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి కనుకుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఐఎం కుల, మత, వర్గాలకు ప్రాధాన